జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 19 | అక్టోబర్ | 2024 | పేజీలు : 5



# మునగ సాగు చేయండి

## పెట్టుబడి మాది :కలెక్టర్ జితేష్ వి పాటిల్





2 లో




# అర్హత లేని నియామకాలు

- మెడికల్ కళాశాలలో అర్హత లేని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు
- కనీస విద్య, నైపుణ్యం లేని అభ్యర్థులను ఎంపిక చేసిన యారోవ్ ఏజెన్సీ
- ప్రిన్సిపల్ గుర్తించి 23 మంది విధులు నిలిపివేత
- తదుపరి చర్యగా ఏజెన్సీకి నోటీసులు

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి :*

జిల్లాలోని మెడికల్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న 23 మంది స్కిల్డ్ ఉద్యోగులను కనీస విద్యార్హతలేమి కారణంగా వారి విధులను నిలిపివేశారు. కళాశాల ప్రతిపాదిం చినట్టు ఆయా సంబంధిత ఉద్యోగాలలో కనీస అర్హత, నైపుణ్యం లేని అభ్యర్థులను గమనించిన ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆరు నెలల క్రితం 49 స్కిల్డ్ ఉద్యోగులను కళాశాల అవసరాల నిమిత్తం ఔట్సోర్సింగ్ పద్ధతిన నియమించుకునేందుకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ద్వారా టెండర్ ను పిలిచింది. అందులో యారోవ్ ఏజెన్సీ ద్వారా పొరుగు సేవలను అందుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

మిగతా 2 లో..





# విద్యాశాఖలో చలనం

## మొదలైన ప్రక్షాళన

- -చరవాణి వాడే ఉపాధ్యాయుల్లో గుబులు
- -ఇక వ్యాపార లావాదేవీలకు చెల్లు
- -తరగతి గదిలో చరవాణి వాడకుండా కార్యాచరణ మొదలుపెట్టిన విద్యాశాఖ

**చంద్రుగొండ, అక్టోబర్ 18, (జిల్లా ఎడ్యుకేషనల్ )ప్రజా జ్యోతి:**

జిల్లా విద్యాశాఖ నుంచి పాఠశాలలకు మొబైల్ ఫోన్లు తరగతి గదిలో వాడకుండా కార్యాచరణకు ఉపక్రమించారు. గత సెప్టెంబర్ 11న జిల్లా విద్యాశాఖ అధికారి ఎం నరసింహా చారి తరగతి గదిలో ఫోన్లు వాడకుండా సర్క్యులర్ జారీ చేసిన పిమ్మట కొద్దిరోజులపాటు ఆదేశాలు పాటించిన కొన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తిరిగి తమ వ్యాపార కార్యకలాపాల కోసం మొబైల్ ఫోన్ లను తరగతి గదిలో వాడుతున్న విషయాన్ని ప్రజా జ్యోతి ద్వారా జిల్లా విద్యాశాఖ దృష్టికి తీసుకురావడంతో మరోమారు జిల్లాలోని అన్ని పాఠశాలలకు సంబంధిత మండల విద్యా వనరుల శాఖ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి నుండి మొబైల్ ఫోన్ వాడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

మిగతా 2 లో..





# ఇల్లెందుకు.. పూర్వ వైభవం..!

- నూతన ఓసీ అనుమతులు!
- 12 ఏళ్ల వరకు డోకా లేని ఇల్లందు!
- 25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి!
- సుమారుగా వందల మందికి ఉపాధి!
- బ్లాస్టింగ్ జోన్ లో రిప్పర్ టెక్నాలజీ తో బ్లాస్టింగ్
- నూతన ఓసిలో వెలువడనున్న జి-12, జి 14 బొగ్గు!
- 2025 ఏప్రిల్ లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం!

**ఇల్లందు, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:**

సింగరేణికి మొదట బీజం పడింది ఇల్లందులోనే.. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందుకు పూర్వ వైభవం రానున్నది. 21 ఇంక్లైన్, జెకె ఓసి లను కలుపుతూ యాజమాన్యం, స్థానిక అధికారులు నూతన ఓసి కోసం ఎంతో కాలంగా కృషి ఫలితంగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణం మార్పు శాఖ సూత్రప్రాయంగా అనుమతులు ఇవ్వడం జరిగింది.

మిగతా 2 లో..

# అర్హత లేని నియామకాలు

(మొదటి పేజీ తరువాయి)

అయితే నిబంధనల ప్రకారం కళాశాల అధికారులు సూచించినట్టు ఆయ సంబంధిత వాటిలో పూర్తి అర్హత, నైపుణ్యం కలిగిన ఉద్యోగులనే ఔట్సోర్సింగ్ సంస్థ ఎంపిక చేసి ఇవ్వవలసి ఉంటుంది. కానీ అందులో సగం మందికి.. సంబంధిత ఉద్యోగార్హత, నైపుణ్యం లేదని కళాశాల యాజమాన్యం నిలిపివేయడం ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది. ఉద్యోగుల ఎంపికను యారోవ్ ఏజెన్సీ విద్య అర్హతను బట్టి ఎన్నుకుందా..! ఇతర ప్రలోభాలకు లోనై అడ్డగోలుగా నియమించిందనన్న ప్రచారం కళాశాల వ్యాప్తంగా నడుస్తోంది.

**నియామకాలు ఇలా..**

వైద్య కళాశాల అవసరాల నిమిత్తం సాధారణ, నైపుణ్యాలు గల 49 ఖాళీలను గుర్తించి.. సంబంధిత జిల్లా ఉపాధి కల్పన శాఖ ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు చేపట్టేందుకు ప్రవేట్ ఏజెన్సీల నుండి టెండర్లను స్వీకరించారు. ఈ టెండర్ దాఖలు చేసిన సంస్థల మధ్య ఎంపిక ప్రక్రియను నిర్వహించి.. సమర్థత గల ఏజెన్సీగా యారోవ్ ను గుర్తించి ఉద్యోగులను కేటాయించే బాధ్యతలను అప్పచెప్పారు. ఇందులో ప్రధానంగా భర్తీ చేయవలసిన ఉద్యోగాలకు సంబంధించి.. అభ్యర్థుల విద్యార్హత, నైపుణ్య సంబంధిత అంశాలను ఆ ఏజెన్సీకు ముందే వ్రాతపూర్వకంగా తెలియజేస్తారు. అయితే ప్రధానంగా ప్రభుత్వ ఆఫీసులు, ఆసుపత్రి, కళాశాలలలో ఈ ప్రక్రియ ద్వారా ఉద్యోగులను నియమించడం వల్ల కావలసిన తక్షణ ఉద్యోగ అవసరాలును తీర్చుకునే అవకాశం ఉంటుంది. దానితోపాటు అధిక జీతాల నియంత్రణ, సరైన నైపుణ్యం గల వారిని ఎంచుకునే అవకాశం ఉంటుంది. ప్రధానంగా పరిసరా ప్రాంతాల నిరుద్యోగులకి ఎక్కువగా ఉద్యోగ అవకాశం సైతం లభిస్తుంది. కానీ ఈ నియమకాలను ఆయా ఏజెన్సీలు ఖచ్చితంగా అభ్యర్థుల విద్యార్హత, సమర్థతను బట్టి పారదర్శకంగా ఎంపికలు నిర్వహించాల్సి ఉంటుంది.

**నియామకాలపై అనుమానాలు..**

జిల్లాలో ఉన్న ఏకైక వైద్య కళాశాల తక్షణ అవసరాల కొరకు ల్యాబ్ టెక్నీషియన్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్, థియేటర్ అసిస్టెంట్ లాంటి ఉద్యోగాలను టెండర్ ద్వారా ఎంపిక చేసినట్టుగా యారోవ్ ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించారు. అయితే టెండర్ ప్రక్రియలో సమర్థత చూపుకున్న ఈ ఏజెన్సీ.. ఉద్యోగుల ఎంపికలో మాత్రం తన ఆసమర్థతను ప్రదర్శించుకుంది. సంబంధిత ఉద్యోగాలకి కావలసిన కనీస విద్యార్హతను పరిగణలోకి తీసుకోకుండా అడ్డగోలు నియామకాలు చేపట్టింది. దీంతో కొంతకాలం కళాశాలలోని సంబంధిత బోధకులు, అధికారులు ఈ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను గుర్తించిన ప్రిన్సిపాల్ ఈ ఉద్యోగుల వృత్తి సంబంధిత నైపుణ్యం, ఉత్తీర్ణతను పరిశీలించారు. అందులో సుమారు 23 మందిని అనర్హులుగా గుర్తించి వారి విధులను నిలిపివేశారు. సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేసి వెంటనే నైపుణ్యం గల కొత్త వారిని నియమించాలని ఆదేశించారు. లేనిపక్షంలో కొత్త టెండర్ ప్రక్రియకు సిద్ధమవుతామని అందులో పేర్కొన్నట్టు తెలుస్తోంది. అయితే యారోవ్ ఏజెన్సీ ఉద్యోగాల నియామకాల సమయంలో నిరుద్యోగుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసిందని ఆరోపణలు రావడం గమనార్హం.

## కొందరిని అనర్హులుగా గుర్తించాము -ప్రిన్సిపాల్ రాజ్ కుమార్



యారోవ్ ఏజెన్సీ నియమించిన 49 మంది స్కిల్డ్ ఉద్యోగులలో 20 కంటే ఎక్కువ మందిని అనర్హులుగా గుర్తించాం. ప్రధానంగా కేటాయించిన ఉద్యోగాలలో సంబంధిత అభ్యర్థికి విద్యార్హతతోపాటు , కనీస నైపుణ్యం కూడా లేదు. గుర్తించిన అందరిని వెనక్కి తీసుకొని నైపుణ్యం గల ఉద్యోగులను ఇవ్వమని ఏజెన్సీకి లెటర్ ఇచ్చాం. సమయానుసారం ఉద్యోగులను అందివకపోతే.. తదుపరి చర్యగా కొత్త టెండర్ ప్రక్రియను మొదలు పెడతాం.

# ఇల్లందుకు పూర్వవైభవం!



(మొదటి పేజీ తరువాయి)

బ్రిటిష్ పాలనలో దేశ వ్యాప్తంగా జరిగిన సర్వేలో తొలిసారిగా బొగ్గు నిక్షేపాలను 1986లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి డాక్టర్ విలియమ్ కింగ్ కనుగొన్నాడు. హైదరాబాద్ దక్కన్ కంపెనీ లిమిటెడ్ ను ఏర్పాటు చేసి బొగ్గు తవ్వకాలను ప్రారంభించారు. 1921లో వ్యాపార పెరుగుదల కోసం మద్రాసులో కంపెనీ కార్యాలయాన్ని స్థాపించారు. అప్పటివరకు దక్కన్ కంపెనీగా ఉన్న పేరును సింగరేణి కంపెనీ లిమిటెడ్ గా మార్చి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో సర్వే నిర్వహించి బొగ్గు నిక్షేపాలను కనుగొన్నారు. ఇల్లందు ఏరియాలో బ్రిటిష్ వారి 8 భూగర్భ గనులతో పాటు 29 డిప్, పొలంపల్లి, 21 ఇంక్లైన్, 24, 20 పిట్, 23 గనులతో పాటు జెకె 1, 2, 3, 4, 5, మడెంపల్లి ఓసి, కోయగూడెం ఓసి 1,2 లను ప్రారంభించడం జరిగింది. కాగా కోయగూడెం ఓసి 3 సైతం త్వరలోనే ప్రారంభం కానుంది. దక్షిణ భారతదేశంలోనే రెండవ పెద్ద పరిశ్రమగా లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న సింగరేణిలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రత్యేకంగా, పరోక్షంగా ఆధారపడి జీవనం గడిపేవారు లక్షలాది మంది ఉన్నారు. సంస్థలో లక్ష 17వేల మంది ఉన్న కార్మికులు నేడు దాదాపు 40వేలకు పైగా తగ్గిపోయారు. గోదావరి పరివాహక ప్రాంతంలో సుమారు 8775 మిలియన్ టన్నుల బొగ్గు దాదాపు 1100 మీటర్ల నుండి 1600 మీటర్ల లోతున ఉన్నట్లు కేంద్ర జియోలాజికల్ సర్వే తేటతెల్లం చేసింది. కానీ ఓసీలలో కేవలం 100 నుండి 120 మీటర్ల లోతు వరకే బొగ్గును వెలికితీసే అవకాశం ఉంటుంది. అంటే 1600 మీటర్ల లోతున ఉన్న బొగ్గులో కేవలం 10 శాతమే తీస్తుండగా మిగిలిన 90 శాతం బొగ్గు భూమిలోనే మిగిలిపోనుంది. 8775 మిలియన్ టన్నుల బొగ్గులో 134 సంవత్సరాల సింగరేణి చరిత్రలో ఇప్పటివరకు దాదాపు 1200 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే తీయడం గమనార్హం. కాగా ఇల్లందు ఏరియాలో నూతన జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ వల్ల 12 ఏళ్ల వరకు ఎలాంటి డోకా లేదనేది వాస్తవం. నూతన ఓసిలో 25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు వార్షిక సంవత్సరానికి 2 మిలియన్ టన్నుల బొగ్గు తీయడం జరుగుతుంది. దింతో నూతన ఓసి 524 హెక్టార్లలలో 151. 85 హెక్టార్ల అటవీ శాఖ భూమి అవసరం కానుంది. ఈ క్రమంలో సుమారుగా 400 మందికి ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. సింగరేణి కార్మికులు సైతం సుమారుగా 150 మంది విధులు నిర్వహించనున్నారు. ఈసి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వచ్చే నెలలో అనుమతి రానున్నట్లు తెలుస్తుంది. 2024-25 వార్షిక సంవత్సరంలో నూతన జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి కానున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఈ నూతన ఓసిలో జి-12, జి- 14 గ్రేడ్ బొగ్గు లభ్యమయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. బ్లాస్టింగ్ జోన్ లో రిప్పర్ టెక్నాలజీతో బ్లాస్టింగ్, నాన్ బ్లాస్టింగ్ జోన్ లో పాత పద్ధతిలోనే బ్లాస్టింగ్ చేయనున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ, సింగరేణి యాజమాన్యం, స్థానిక అధికారులు, కార్మిక సంఘ నేతలు, కార్మికులు, పరిసర ప్రాంతాల ప్రజల కృషి, పట్టుదల, ఐక్యత వల్లనే నూతన జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ కోసం కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ సూత్రప్రాయంగా అనుమతులు రావడం మాత్రం వాస్తవం. అంతేకాకుండా ప్రస్తుత జియం జాన్ ఆనంద్ కృషి ఎంతో ఉందని, సింగరేణి పునుమరుగు కావద్దనే లక్ష్యంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు, స్థానిక అధికారుల ద్వారా పూర్తి స్థాయిలో అన్ని రకాల నివేదికలను పంపడం జరిగింది. ఇక మరో 12 ఏళ్ల వరకు ఇల్లందు మనుగడకు ఎలాంటి డోకా లేదని, ఇల్లందు ఏరియాకు పూర్వ వైభవం వస్తదని అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇల్లందు ఏరియాకు మరింత భవిష్యత్తు

**జాన్ ఆనంద్, జనరల్ మేనేజర్, ఇల్లందు ఏరియా**




21 ఇంక్లైన్, జెకె 5 ఓసిని కలుపుతూ త్వరలో ప్రారంభం కానున్న నూతన ఓసి వల్ల ఇల్లందు ఏరియాకు మరింత భవిష్యత్తు ఉంటుంది. సుమారుగా 12 ఏళ్ల వరకు ఎలాంటి డోకా ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సి అండ్ యండి బలరాం నిరంతర కృషి వల్లనే ఈ నూతన ఓసికి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ నుంచి సూత్రప్రాయంగా అనుమతి రావడం జరిగింది. 524 హెక్టార్లలో నూతన ఓసి ప్రారంభం కానుంది. 25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రావడం జరుగుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వందల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుంది. ఈసీ అనుమతుల కోసం దరఖాస్తు చేయడం జరిగింది. నవంబర్ నెలలో ఈసీ అనుమతులు వచ్చే అవకాశం ఉంది. నూతన ఓసి ప్రాజెక్టు కోసం ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘ నేతలు, కార్మికులు, ప్రజల సంపూర్ణ సహకారం ఎంతో ఉంది. నూతన ఓసి లో జి -12, జి -14 గ్రేట్ బొగ్గు ఉత్పత్తి కానుంది.

## మునగ సాగు చేయండి



చంద్రుగొండ ,అక్టోబర్ 18, ప్రజా జ్యోతి: చిన్న సన్న కారు రైతులు 5 ఎకరాల లోపు ఉన్న వారు మునగ సాగు చేపట్టాలని దానికి అయ్యే ఖర్చు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రభుత్వం భరిస్తుందని రైతులు ముందుకు రావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అశోక్, వ్యవసాయ శాఖ అధికారి వినయ్, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్స్, మేట్స్, కలెక్టర్ జితేష్ బి పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా పదివేల ఎకరాల్లో మునగ సాగు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుపుతూ 5 ఎకరాలు లోపు ఉన్న రైతులు పత్తి, వరి ,పామాయిల్ లలో అంతర పంటగా మునగ సాగు చేయాలని దానికి అధికారులు రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. ఎకరాకి సుమారు 1000 మొక్కలు వేయాల్సి ఉండగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మొక్కలు నాటే కాడి నుంచి దానిని కాపాడే వంకు ఎకరానికి మూడు వేల రూపాయలు చొప్పున రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సైతం చేయనున్నట్లు దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శనివారం నుండి రైతులతో ముఖాముఖి సమావేశాలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మునగ సాగు చేసే విధంగా వారికి అవగాహన కల్పిస్తామని ఎంపీడీవో అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్స్, మేట్స్ పాల్గొన్నారు.

# విద్యాశాఖలో చలనం

(మొదటి పేజీ తరువాయి)

వెలువ డినట్లు విశ్వసినీయ సమాచారం. అదేవిధంగా పాఠశాలలో బోధనపై దృష్టి పెట్టకుండా వ్యాపారాల పై దృష్టి పెట్టె వారి ఆటలు కట్టించే విధంగా సంబంధిత జిల్లా విద్యా శాఖ నుండి పాఠశాల బోధన జరిగే సమయంలో ఇప్పటికే రియల్ ఎస్టేట్, చిట్స్ తదితర వ్యాపారాలు చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు సేకరించి వారి మొబైల్ ఫోన్లకు కాల్ చేసి పనితీరును అంచనా వేసి చర్యలు చేపట్టేందుకు విద్యాశాఖ సిద్ధమైనట్లుగా సమాచారం. అవసరమైతే ఫోన్లు వాడే వారి వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ లను కూడా పరిశీలించే అవకాశం ఉంది .సమయపాలన పాటించని ఉపాధ్యాయుల పై సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులపై బాధ్యత పెట్టినట్లుగా తెలుస్తుంది. సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి ఎం నరసింహ చారి ఆకస్మిక తనిఖీలు చేపట్టితే విద్యా వ్యవస్థలో ప్రక్షాళన ప్రారంభమై ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెడతారు అని విద్యార్థుల తల్లిదండ్రులు తమ మనోభావాలు వెల్లడి చేస్తున్నారు.

## 800 మెగా వాట్స్ సేవాసమితి ఆధ్వర్యంలో గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

*పాల్వంచ, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి :*

కేటీపీఎస్ 7వ దశ 800 మెగా వాట్స్ సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పరిధి బొల్లేరుగూడెంలోని స్థానిక గ్రంథాలయానికి వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలతో పాటు కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా 800 మెగా వాట్స్ సేవాసమితి వారు మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో విద్యార్థులకు చదువుతోపాటు పోటీ పరీక్షలపై అవగాహన అవసరమని అన్నారు. గ్రూప్ వన్ ప్రిపరేషన్ మెటీరియల్స్ ను గ్రంథాలయంలో అందజేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ 7వ దశ 800 మెగా వాట్స్ సేవాసమితి చుండూరు శ్రీనివాసరావు, జాస్తి శ్రీనివాస్, కిరణ్ కుమార్, జక్క ప్రసాద్, వేణు, యాస్మిన్, నరేందర్, అరుణ్ కుమార్, వరికూటి శ్రీనివాసరావు, లైబ్రరీ మధు బాబు తదితరులు పాల్గొన్నారు.



# పీడీఎస్‌యు అర్థ శతాబ్ది ఉత్సవాలు

**-సులనగర్ జెడ్పి హైస్కూల్లో పోస్టర్ ఆవిష్కరణ**

**-అక్టోబర్ 21వ తేదీలో ఖమ్మంలోనిది రికార్డు హైస్కూల్లో పిడిఎస్యు అధ్యక్ష శతాబ్ది వారోత్సవాల సభను చేశారం చేయండి**



టేకులపల్లి,అక్టోబర్18,ప్రజాజ్యోతి : అక్టోబర్ 21న ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్లో మరియు అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో పిడిఎస్యు అర్ధ శతాబ్దోత్సవాల సందర్భంగా సభను పిడిఎస్యు ప్రస్తుత, పూర్వ విద్యార్థులు మేధావులు విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ కోరారు. శుక్రవారం టేకులపల్లి మండలంలోని సూలనగర్ జడ్ పి హైస్కూల్ నందు పిడిఎస్యు అర్ధ శతాబ్దోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్సల్స్ బరి ,శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో 1972 లో ఉస్మానియా యూనివర్సిటీ లో విప్లవ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి నేతృత్వంలో పిడిఎస్ పురుడుపోసుకొని 74లో జె.సి.ఎస్ ప్రసాద్ నాయకత్వం లో పిడిఎస్యు అరంభించి నేటికి 50 వసంతాలు పూర్తి చేసుంటున్న సందర్భంగా పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అక్టోబర్ 21 ఖమ్మంలో, 24 న హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియం కేంద్రంలో అర్ధ శతాబ్దోత్సవ సభలను జరుపుతున్నామని ఈ సభలను ప్రజాస్వామికవాదులు పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

**అరుణోదయ సమాఖ్య జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి పిలుపు**



టేకులపల్లి,అక్టోబర్ 18, ప్రజాజ్యోతి : అరుణోదయ సాంస్కృతిక సమైక్య తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఈనెల 20న నర్సంపేటలో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సమాఖ్య జిల్లా అధ్యక్షులు జక్కం కొండలరావు, కార్యదర్శి మంతెన కొండలరావు టేకులపల్లి ఏర్పడేసిన విలేకరుల సమావేశంలో వారు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ జనరల్ కౌన్సిల్ లో కవులు,క ళాకారులు, రచయితలు,కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జక్కం కొండలరావు,కార్యదర్శు లు మెంతెన కొండలరావు విజ్ఞప్తి చేశారు. నర్సంపేటలో డప్పు,కోలా టం. డోలి,గొంగడి తదితర కళాకారులతో భారీ ప్రదర్శన జరగనుందని వారు వివరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బి. నర్సింగ్,సహాయ కార్యదర్శి వీరమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

## పోస్టర్స్ ఆవిష్కరణ.



గుండాల అక్టోబర్ 18. ప్రజా జ్యోతి . ప్రగతిల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలను కోరుతూ గుండాల ప్రభుత్వ కళాశాల ముందు పోస్టర్స్ ఐస్కరించారు పిడిఎస్యు జిల్లా సహా కార్యదర్శి గుగులోత్ భాస్కర్ పివైఎల్ మండల అధ్యక్షులు తాటి రమేష్ కార్యదర్శి కల్తి ప్రమోద్ పాల్గొని ఈ కార్యక్రమం అనుదేశించి మాట్లాడారు 21న ఖమ్మంలో 24న హైదరాబాదులో జరిగే 50 స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలని కోరారుకేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పేదలకు ఉచిత నాణ్యమైన కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పాలకులు హై స్కూల్ నుండి యూనివర్సిటీల స్థాయి వరకు విద్య ను ప్రైవేట్ కార్పొరేట్ సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కట్టబెట్టడం వలన విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు గత 50 ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపన ధ్యేయంగా %ూణూఖ% గా ఉద్యమిస్తుంది అని అన్నారు. హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో నూతన ఉత్తేజంతో భవిష్యత్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున సంఘటితంగా విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమములో ప్రస్తుత పి డి ఎస్ యు నాయకులు మధు, రాజేష్, ప్రవీన్, పి వై ఎల్ మండల నాయకులు ఇసం రమేష్ , ఇసంసుధాకర్, అరేం రామారావు, కల్తీ ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

## రామ భక్తులకు ఘన స్వాగతం.





గుండాల అక్టోబర్ 18. ప్రజా జ్యోతి

కాకినాడ నుండి అయోధ్య కు సైకిల్ ద్వారా బయలుదేరిన భక్తులకు గుండాల మండల కేంద్రంలో ఘనంగా స్వాగతం పలికారు గుండాల రామాలయ అధ్యక్షులు ఇరుకుల్లూరి వెంకటేశ్వర్లు పట్వారి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతర. శుక్రవారం రామాలయం నుండి ఊరిమీదల వరకు డప్పు వాయిద్యాలతో తీసుకువెళ్లి సంబరాలను నిర్వహించారు సైకిల్ యాత్ర ద్వారా వందల కిలోమీటర్లు నలుగురు ఆర్థికలు ప్రయాణం చేయడం ఎంతో ఆనందంగా ఉందని గుండాల ప్రముఖులు వారి నిర్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి నగేష్ వ్యాసారపు సురేష్ తవ్డోజు సురేష్ గుండెబోయిన లక్ష్మీనారాయణ మానాల శ్రావణ్ కోడూరి శ్యామ్ మానాల వెంకటేశ్వర్లు మానాల శ్రావణ్ మానాల సతీష్ గుండెబోయిన లక్ష్మీనారాయణ మాచర్ల వంశీ గడ్డం సాయి పిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

సారపాక గాంధీనగర్లో కార్డెన్ సెర్చ్





బూర్గంపాడు, అక్టోబర్18, ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయితీ పరిధిలోని గాంధీనగర్లో శుక్రవారం జిల్లా ఎస్పి ఆదేశాలతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, సిఐ వినయ్ కుమార్, బూర్గంపాడు ఎస్ఐ ఈ రాజేష్, పలువురు ఎస్ఐలతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులు కనబడితే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం పాల్వంచ సిఐ వినయ్కుమార్ మాట్లాడుతూ సరైన డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని, సెకండ్ హ్యాండ్ వెహికల్స్ కొనుగోలు చేసే వారు తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియపరచాలని అన్నారు. కార్డెన్ సెర్చ్ సరైన ధృవీకరణ పత్రాలు లేని 26 వాహనాలను బూర్గంపాడు పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందన్నారు. అయితే సారపాకలోని తాళ్లగొమ్మూరు, బూర్గంపాడు మండల కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తే ఎన్నో అక్రమ రవాణాలు బయటపడే అవకాశాలు ఉన్నాయని పలువురు వాపోతున్నారు. ఈకార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిఐ రమాకాంత్, ఎస్ఐలు ప్రవీణ్, విజయ, రాజశేఖర్, సురేష్, డాగ్ స్క్వాడ్ అధికారులు, ఏఎస్ఐలు, మహిళ ఏఎస్ఐలు, కానిస్టేబుల్స్, సుమారు 80 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

గుండాల. 18. ప్రజా జ్యోతి. రైతుల పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ తాసిల్దార్ కు వ్యవసాయ శాఖ అధికారి కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ద్వేషించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పండించిన పంటలన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని గుండాల మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా నాయకులు మాచర్ల సత్యం మండల కార్యదర్శి కొమరం శాంతయ్య రైతు సంఘం నాయకులు సింగయ్య ఇసం కృష్ణ సర్ప సుగుణ రావు జగన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# కష్టమర్లకు నాణ్యమైన పెట్రోల్ ను అందించాలి

- పాల్వంచలో శుభ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన కొత్వాల





**పాల్వంచ, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:** కష్టమర్లకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను అందించాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కుంటినాగులగూడెం లో ఏర్పాటు చేసిన శుభ ఫిల్లింగ్ స్టేషన్ ను శుక్రవారం కొత్వాల ప్రారంభించారు. శుభ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు ముప్పాళ్ళ పద్మ, జాస్తి ధనలక్ష్మిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభ పూజలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతి సామాన్యుడికి కూడా వాహనం నిత్యావసరమైన పరిస్థితులలో క్వాలిటీ, క్వాంటిటీ ముడి సరుకును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రంగా కిరణ్, పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, కందుకూరి రాము, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, పులి సత్యనారాయణ, పిట్టల రాము, మాలోత్ కోఠి నాయక్, శాంతి వర్ధన్, అజిత్, సామా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ లోకి దూసుకు వచ్చిన లారీ

## తప్పిన ప్రమాదం





**చంద్రుగొండ, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** ఎన్నోసార్లు పాఠశాలలోకి లారీలు దూసుకు వచ్చినా ఎటువంటి ప్రమాదం జరగకపోవడం ఆ గ్రామస్తుల అదృష్టంగా భావించవచ్చు. మరోమారు చంద్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు మూలమలుపు వద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బంజార వైపు నుండి కంకర్ తో వస్తున్న అతివేగంతో వస్తున్న లారీ అదుపుతప్పి స్కూల్ లోకి దూసుకు వచ్చి బోల్తా పడింది. అప్పటికే పాఠశాల వదిలేయడంతో విద్యార్థులతో ఇళ్లకు వెళ్లారు. ఉపాధ్యాయులు ఇంకా పాఠశాలలోనే ఉన్నారు. ఐదు నిమిషాల ముందుగా ఈ సంఘటన జరిగితే ఊహించటం కష్టమేనని గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ క్లీనర్ కు స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్తులు కథనం ప్రకారం లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని ఆరోపిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు ఒకటి కాదు రెండు కాదు పలుమార్లు జరిగి బొగ్గు టిప్పర్లు కాడినుంచి కర్ర లోడుతో వస్తున్న లారీలు అదే పాఠశాల వద్ద బోల్తా పడిన సంఘటనలు ఉన్నాయి. గ్రామస్తులు మాత్రం ఇటువంటివి పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని స్కూలు ప్రహరీ గోడ పటిష్టంగా నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

# స్థానిక వ్యాపారస్తులకు పునరావాసం కల్పించి భూసేకరణ చేపట్టాలి

-ఐటీడీఏ పీవోకి వినతిపత్రం అందించిన సిపిఐ(ఎం) బృందం



**భద్రాచలం, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి:** భద్రాచలం గ్రామపంచాయతీ నందు జరిగిన గ్రామసభలో భద్రాచలం పట్టణంలోని రామాలయం మాడవీధుల అభివృద్ధి కొరకు వారికి ఇచ్చే ప్యాకేజీ విషయంలో చర్చించడం కొరకు జరిగిన గ్రామసభ నందు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మరియు సిపిఎం పార్టీ నాయకులు పాల్గొని ఇప్పటికే తెలంగాణ పేరుతో విభజించిన భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని రామాలయం అభివృద్ధి జరిగితేనే భద్రాచలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆ పేరుతో అక్కడున్నటువంటి వ్యాపారులు ,చిరు వ్యాపారులు ,పొట్ట కొట్ట వద్దని వారికి వేరే చోట వ్యాపార సముదాయం ఏర్పాటు చేయాలని భూమి ఇచ్చి నష్టపోయిన గృహముదాయాలకి వ్యాపార సముదాయాలకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చి వారికి పక్కా గృహాలు నిర్మించాలని అదేవిధంగా పట్టణంలోని ఏఎంసీ కాలనీలో డ్రైనేజీ సమస్య పైన ,డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలని, స్థానికంగా అనేక కాలనీలో రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని విద్యుత్ స్తంభాలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి రూపంలో ఐటీడీఏ పీవో భద్రాచలం గ్రామపంచాయతీ ఇన్చార్జి కు దరఖాస్తులు ఇవ్వటం జరిగినది. శుక్రవారం గోదావరి స్థానాలు రేవు వద్ద నలుగురు మునిగిపోతుండగా అక్కడే ఉన్న ఫోటోగ్రాఫర్ తను ప్రాణాలకు తెగించి లక్ష్మణ్ అనే వ్యక్తి వారిని కాపాడారని దీనికి ప్రధాన కారణం అక్కడ స్విమ్మర్స్ లేకపోవడం సరైనటువంటి భద్రతా చర్యలు చేపట్టక పోవటం వలన అనేక సంఘటనలు ప్రమాదాలు జరిగి అనేకమంది యాత్రికులు చనిపోతున్నారని దీనిపై వెంటనే దేవస్థానం అధికారులు భద్రత చర్యలు చేపట్టి వెంటనే స్విన్నర్స్ ని, బోట్లను నియమించడానికి కృషి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండారు శరత్ బాబు , సున్నం గంగా, రత్నం , గంగా ,సుధా, సీత, రాము, వాసు ,అనేకమంది స్థానిక ప్రజలు సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# యువత జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలి



**భద్రాచలం, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:** నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు పై స్థాయి వరకు చదువుకొని ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి పథకాలపై నిర్వహించిన కౌన్సిలింగ్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని అందుకు ప్రతి ఒక్కరు ఐటీడీఏ భవిత సెల్ ద్వారా నిర్వహించే వివిధ రకాల వృత్తి శిక్షణలో తర్ఫీదు పొంది శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొంది ఆర్థిక వేసిన పాటు కల్పించుకోవాలని ఆయన అన్నారు. వివిధ కోర్సులలో చేరడానికి కౌన్సిలింగ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవకాశం కల్పిస్తామని దానిని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని ఆయన అన్నారు. అనంతరం జేడీఎం మాట్లాడుతూ టైలరింగ్ శిక్షణ కు 65 మంది దరఖాస్తు చేసుకున్నారని, మష్రూమ్ కల్టివేషన్ శిక్షణ కు పదిమంది దరఖాస్తు చేసుకున్నారని వీరికి రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఖమ్మం ద్వారా వైటీసీలో 30 రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని, తేనెటీగల పెంపకం శిక్షణకు 23 మంది దరఖాస్తు చేసుకున్నారని, కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం ద్వారా భద్రాచలంలో పది రోజులు శిక్షణ అందించడం జరుగుతుందని, బ్యూటీషియన్ శిక్షణ కు 16 మంది, ఎలక్ట్రీషియన్ శిక్షణకు 9 మంది దరఖాస్తు చేసుకున్నారని,ఐటిసి బూర్గంపాడు లో నెలరోజుల పాటు శిక్షణ అందించి శిక్షణానంతరం ప్రైవేటు కంపెనీలలో నెలకు 12,000 నుండి 18 వేల రూపాయల వేతనం వచ్చేలా ప్రైవేటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, మిగతా కోర్సులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి కల్పించుకోవడానికి వెసులుబాటు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, ఐటీసీ సంస్థ నుంచి అనూష, ఉప్పల్, భవిత సెల్ సిబ్బంది మణికుమారి, సమ్మయ్య కౌన్సిలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామయ్య సన్నిధిలో సినీ హీరో సుమన్

**భద్రాచలం, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని ప్రముఖ సినీనటుడు సుమన్ శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు సుమన్ ను ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా ద్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించారు. స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా స్వామివారిని దర్శించి పూజలు చేశారు. అనంతరం శేషవస్త్రాలు, తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు లక్ష్మీతాయారు అమ్మవారు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో





ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. రామాలయంలో స్వామివారి దర్శనం అనంతరం హీరో సుమన్ పట్టణంలోని నన్నపనేని మోహన్ స్కూల్ సందర్శించి అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలో వంటల రాంబాబు ఆధ్వర్యంలో ప్రారంభమైన అన్నమయ్య హొటల్ సందర్శించి భోజనం చేసారు .వ్యాపార రంగంలో వంటల రాంబాబు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు ,కార్యక్రమంలో పట్టణ సీఐ సంజీవరావు ,నన్నపనేని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టియుసిఐలో ఇఫ్టూ విలీన సభను జయప్రదం చేయండి







**ఇల్లందు, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:**

ఈనెల 20న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న టియుసిఐలో ఐఎఫ్టియు వీలిన ఐఎఫ్టియూ నేతలు పాయం వెంకన్న, షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు లు కోరారు. శుక్రవారం ఇల్లందులో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కోరుతూ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. వేతన జీవోలను మోడీ ప్రభుత్వం సవరణ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం 2017 నుండి వేతన జీఓలను సవరణ చేయకపోవడం వల్ల కార్మికుల వేతనాలు పెరగకుండా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎఫ్టియూ గత 40 ఏళ్లుగా సింగరేణి, హమాలి, మోటర్, మున్సిపల్, తదితర రంగాలలో వారి వేతన ఒప్పందం, అనేక సమ్మె పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. 12 గంటల పని గంటలకు వ్యతిరేకంగా పోరాడి 8 గంటల పని సాధించి పెట్టిందని గుర్తు చేశారు. ఈ తరుణంలో విధానపరమైన నిర్ణయంతో 2 సంవత్సరాల కాలంగా ఐఎఫ్టియుగా అనేక కార్యక్రమాలు ఆందోళన నిర్వహించి, కార్మికులను సంఘటితం పరిచిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐలో ఐఎఫ్టియు విలీనం చేయడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటేబలమైన దేశంలో విప్లవ కార్మిక సంఘం అవసరమని భావించి, ఈనెల 20 నుండి టియుసిఐగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడుతుందన్నారు. టియుసిఐని కూడా కార్మికులు కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు, ఆసరా పెన్షన్లను అర్హులైన కార్మికులందరికీ ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో అర్హులైన కార్మికులకు ఇల్లు మంజూరు కాకుండా చేస్తే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత టీఆర్ఎస్ ప్రభుత్వం మూటకట్టు కున్నట్టుగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోస్, వీరన్న శేషయ్య, గురునాథం, రఘు, సీతారాములు, బొల్లి రవి, నరేష్ వెంకన్న, మహేష్, సదా, సంపత్, పుష్ప, సత్యనారాయణ, రమా, బండారు లక్ష్మి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత పత్తి మార్కెట్ ను ఏర్పాటు చేయాలి

**సీపీఎం**

**పత్తి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.**

**రైతు రుణమాఫీ తక్షణమే విడుదల చేయాలి.**

**జూలూరుపాడు అక్టోబర్ 18 ప్రజా జ్యోతి..**




జూలూరుపాడు శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యార్థంగా గిట్టుబాటు ధరను కల్పించాలని సిపిఎం జూలూరుపాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం బానోత్ ఇస్రా నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడుతూ మండలంలోని అనేక మంది రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారని అన్నారు. పండిన పంటను అమ్ముకోవడానికి శాశ్వత మార్కెట్ లేక దళారీలు తమ ఇష్ట రాజ్యంగా కొంటున్నారని అన్నారు. మార్కెట్ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేశారని గుర్తు చేశారు. దాదాపు 15 సంవత్సరాలు కావస్తున్న నేటికీ శాశ్వత మార్కెట్ లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులకు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. శాసిత మార్కెట్ లేక రైతులు తమ పంటను అడిగిన రేటుకు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. జూలూరుపాడు చుట్టుపక్కల మండలాలు కూడా మండలంలోని ఉన్న మార్కెట్ వద్దకు వస్తున్నారని ఈ మార్కెట్ను శాశ్వత మార్కెట్ గా నిర్ణయించాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి పత్తి రైతులను ఆదుకోవాలని కోరారు. మార్కెట్ ఏర్పాటు కోసం దశల వారి ఉద్యమాలు నిర్వహిస్తాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే రైతు రుణమాఫీలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏడాది రావలసిన రైతుబంధు కూడా ఇంతవరకు ఏ ఒక్క రైతు ఖాతాలో పడలేదని, సాగుకు కావలసిన డబ్బులు రైతుల అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడదని అని అన్నారు. తక్షణమే రైతు రుణమాఫీ రైతు బంధు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గడిదేసి కనక రత్నం, గార్లపాటి వెంకటి, వల్లమళ్ల చందర్ రావు, పద్దం సుగుణ, జల్లి రాధాకృష్ణ,తాటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల రామాలయ అభివృద్ధి జరిగితేనే భద్రాచల ప్రాంతం అభివృద్ధిలో ముందడుగు వేస్తుంది

**-భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్**

**భద్రాచలం, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి:**

ఇటీవల భద్రాచల రామాలయ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధుల విడుదలకు సంబంధించి ఒక జీవోను జారీ చేయడం జరిగింది. ఆ నిధుల ద్వారా భద్రాచల రామాలయ అభివృద్ధి పనులను చేపట్టేందుకు శుక్రవారం భద్రాచలం గ్రామపంచాయతీలో పీసా గ్రామ సభను ఐటిడిఎ పిఓ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పిసా గ్రామ సభలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ పాల్గొని మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అనేక మోసపూరిత హామీలతో భద్రాచలం రామాలయ దేవస్థానం , ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధికి నోచుకోకుండా పదేళ్లు మోసపోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం వచ్చి భద్రాచల ప్రాంత అభివృధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని చెప్పారు, ఆ మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భద్రాచల రామాలయ అభివృద్ధి కొరకు నిధులను విడుదల చేసిందని, అభివృద్ధి పనులకు గాను భూసేకరణ అవసర నిమిత్తం రామాలయ చుట్టుపక్కల ఇంటి స్థలాలను తీసుకోవలసి వచ్చిందని. రామాలయ అభివృద్ధి కొరకు ఇంటి స్థలాలను ఇస్తున్నటువంటి ప్రతి ఒక్కరికీ వారికి కావలసిన నష్టపరిహారం అందించి,తద్వారా వారి ఇష్టపూర్వక మేరకే భద్రాచల రామాలయ అభివృద్ధికి ఉపయోగించుకుంటారని. ప్రభుత్వం వారిస్తున్న ప్యాకేజీ వారికి చాలదని ప్రజలు ఈరోజు జరుగుతున్నటువంటి పీసా గ్రామసభ ద్వారా ఇక్కడున్నటువంటి ఉన్నతాధికారుల దృష్టికి ప్రజలు వారికి కావలసిన నష్టపరిహారాన్ని, వసతులను తెలియజేస్తే అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటారనీ. గత 30,40 ఏళ్లుగా అద్దె భవనాలలో రామాలయం ముందు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి కూడా అధికారులు గుడి పరిసర ప్రాంతాలలో ఒక స్థలాన్ని సేకరించి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసి వ్యాపారాలు నష్టపోయిన వారికి అద్దెకు ఇచ్చే విధంగా ఆలోచన చేయాలని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే విధంగా అధికారులు చొరవ చూపాలని పిసా గ్రామసభ వేదిక పై ఉన్న అధికారులను ఆయన కోరారు.




# చర్ల మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం



**చర్ల, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:**

చర్ల మండల కేంద్రంలో వున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీసులో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక ల్లో ప్రెసిడెంట్ పోలిన రామచంద్ర రావు , సెక్రెటరీ చెన్నా సురేష్, ట్రెజరర్ గుంటుపల్లి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఎన్నికైన పోలిన రామచంద్రరావు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లారీ ఓనర్స్అసోసియేషన్ లో ఉన్న ప్రతి ఒక్క లారీ ఓనర్స్ కు , డ్రైవర్స్ కు,ఎటువంటి ఇబ్బందులకి వచ్చిన కమిటీ వారికి తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నియోజక వర్గ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయండి

**మంత్రికు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే తెల్లం**

**భద్రాచలం, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి :**



రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శుక్రవారం హైదరాబాద్ లో మంత్రి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు ప్రధాన రహదారి వెడల్పు, మరమ్మతులకు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 60కోట్ల ప్రతిపాదనలపై వినతిపత్రం మంత్రికి ఎమ్మెల్యే అందజేశారు. నియోజకవర్గ పరిస్థితిని మంత్రికి వివరించి సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషిచేసి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభు సహకారంతో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# మారుమూల గ్రామంలో జిల్లా అధికారి

**చర్ల, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:**

చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న మారుమూల గ్రామమైన కుర్నపల్లి లో రెండో విడత దోమలకు సంబంధించిన కార్యక్రమాని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ స్పందన మాట్లాడుతూ దోమల మందును ఇంటి లోపలే పిచికారి చేయించుకోవాలని, ప్రతి ఇంటింటికి తిరిగి దోమల మందు పిచికారి చేపించారు. నీటి నిల్వలు లేకుండా వారానికి రెండు సార్లు వాడుకుంటున్న డ్రమ్ములని, సిమెంట్ గోళాలను , శుభ్రపరచుకోవాలని, నీటినిల్వలు ఉన్నట్లయితే దోమల వృద్ధి చెందుతాయని వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విష జ్వరాలు వస్తాయని, ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నందున, జ్వరాలు రాకుండా అందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరం వచ్చినట్లయితే ఆశ వర్కర్ ని సంప్రదించి రక్తపరీక్ష చేయించుకోవాలని, దగ్గర్లో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ కి వస్తే వైద్యం అందించడానికి మేము ముందుంటామని , తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చైతన్య, మెడికల్ ఆఫీసర్ దివ్య నయన, సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ ఆఫీసర్ బాబురావు, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ , హెల్త్ అసిస్టెంట్ వరప్రసాద్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## మనసు ఉండాలి.




గుండాల. ప్రజా జ్యోతి : నొప్పులతో బాధపడుతూ తిరుగుతున్న వారిని చూసి చలించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఎంతో గొప్పతనమని మాజీ ఎంపీపీ ముత్తి సత్యం గుండాల ఎస్ఐ రాజ మౌళి అన్నారు శుక్రవారం నాడు గుండాల మండల కేంద్రంలో మానాల వెంకన్న బ్రదర్స్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ వారి ఏర్పాటుచేసిన ఆయుర్వేద మందుల పంపిణీ కార్యక్రమంలో గ్రీన్ఫీల్డ్ అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు జ్వరం వచ్చి పోయిన రెండు నెలలైనా నొప్పులు పోకపోవడం ఇబ్బందిగా ఉన్న చాలామందికి ఈ మందులు ఎంతో ఉపయోగపడతాయని వారు అన్నారు సుమారు 750 మంది రోగులకు ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తయ్య వాసవి క్లబ్ నాయకులు నాగరాజు రాంబాబు శ్రావణ్ సతీష్ శ్రీశైలం ఉపేందర్ వీరన్న మానాల వీరన్న మానాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్‌కు అంతరాయం

**టేకులపల్లి, అక్టోబర్ 18,ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలోని టేకులపల్లి సబ్ స్టేషన్,బోడుసబ్ స్టేషన్, కోయగూడెం సబ్ స్టేషన్, బొమ్మనపల్లి సబ్ స్టేషన్ 33/11 కేవీ విద్యుత్? సబ్? స్టేషన్?లో మూడవ శనివారం అయినందున మరమ్మతు పనులు చేయనున్న నేపథ్యంలో శనివారం ఉదయం9 గంటల నుండి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందని, ఏ.ఈ టేకులపల్లి దేవా, ఏ. ఈ బుజ్జి కన్నయ్య రైతులకు గ్రామస్తులకు తెలియజేస్తున్నారు.

## భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ



**భద్రాచలం, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి:**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.



# గిరిజన బాలబాలికలు క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

- జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన పిల్లల పాఠశాలల అభివృద్ధికి ప్రోత్సాహకాలు
- భద్రాచలం ఐటీడీఏ పీవో వెల్లడి
- జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన పిఒ







**పాల్వంచ, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి :**

గిరిజన బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ పిలుపునిచ్చారు. పాల్వంచ కిన్నెరసాని క్రీడా మైదానంలో భద్రాచలం ఐటిడిఏ జోనల్ స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఆయా పాఠశాలల బాల బాలికలకు ప్రోత్సాహకరంగా పాఠశాలల అభివృద్ధికి రూ.50 వేలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యతోపాటు, క్రీడల్లో కూడా పాల్గొంటుంటే మానసిక పరిపూర్ణత సాధ్యమవుతుందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. బాల బాలికలు ప్రతిరోజు ఇష్టమైన క్రీడపై దృష్టి సారించి అందులో నైపుణ్యత పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలకు క్రీడా పరికరాలు పంపిస్తామని వెల్లడించారు. గిరిజన విద్యాసంస్థల్లో బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రతి ఆదివారం ఇకనుంచి వినూత్న కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ క్రీడా పోటీల ఎంపికల్లో పాల్గొంటున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎటువంటి పక్షపాతం లేకుండా క్రీడా నైపుణ్యం కలిగిన బాలబాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పంపించాలని సూచించారు. తద్వారా మన ప్రాంతానికి చక్కని పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడా పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక మేనుతో పాటు క్రీడలకు సంబంధించిన ప్రతి వస్తువు సరఫరా చేస్తామని విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా వారికి నచ్చిన క్రీడలలో పాల్గొని అంతర్జాతీయ స్థాయి పోటీలలో గెలుపొంది మెడల్స్ సాధించి మన జిల్లాకు, ఐటిడిఏకి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ జ్యోతి వెలిగించి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా బంధనాన్ని స్వీకరించి, క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆర్చరీ, వాలీబాల్ పోటీలను పిఒ స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంఒ రమణయ్య, ఏటీడీవోలు జహీరుద్దీన్, అశోక్ కుమార్, రాధమ్మ, చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, పిడీలు పీఈటిలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం 29 రద్దు చేయాలని డిమాండ్

### సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్




**టేకులపల్లి, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి :**

సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయం ఎదురుగా జీవో నెంబర్ 29 రద్దు పరచాలని రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు జీవో నెంబర్ 29 వల్ల గ్రూప్ వన్ అభ్యర్థులకు విద్యార్థులకు ఎస్సీ ఎస్టీ బీసీ కులాల వారికి అన్యాయం జరుగుతుంది అనివారు ఆరోపించారు. ఈ రాష్ట్రంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారానే ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. గ్రూప్ వన్ పరీక్షలు ఈనెల 21వ తేదీ నుంచి నిర్వహించడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో అగ్రవర్ణాలకు పట్టం కట్టాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని వారు ఆరోపించారు. ఈ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ గ్రూప్ వన్ అభ్యర్థులు హైకోర్టులో దాదాపుగా 20 కేసుల వరకు వేసి ఉన్నారు కానీ వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా హడావిడిగా ఈ గ్రూపు వన్ పరీక్షలను ఎలాగైనా నిర్వహించాలని పట్టుదలతో ముందుకు వెళ్లడం చాలా సిగ్గుచేటు ఒకవైపు అభ్యర్థులు హైకోర్టులో వేసిన కేసులు క్లియర్ అయిన తర్వాతనే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించాలని ధర్నాలు రాస్తారోకోలు చేస్తా ఉంటే మరోవైపు ఈ రాష్ట్ర ప్రభుత్వం తన పంతాన్ని నెగ్గించుకోవడం కోసం అభ్యర్థులను బలి చేస్తుందనివారు ఆరోపించారు. అగ్రవర్ణాలకు ఈ రాష్ట్రంలో ఆరు శాతం ఉన్నవారికి10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తరతరాలుగా దోపిడీకి గురైన కులాలకు సామాజికంగా వివక్షతకు గురి అయిన కులాలకు విద్యాపరంగా సామాజికంగా వెనుకబడిన కులాలకు రాజ్యాంగ నిర్మాతలు సామాజిక కోణంలో సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఏర్పాటు చేసింది.రిజర్వేషన్ ఇవాళ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దక్కకుండా చేస్తున్నారుఅనివారు ఆరోపించారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ఉపయోగించుకొని నేటి వరకు ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో వారందరినీ ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లను వెరిఫై చేయాలి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ డబ్ల్యూ ఎస్ టిక్కెట్లు జారీ చేశారా లేదా అని నిగ్గు తేల్చాలి అక్రమంగా సర్టిఫికెట్ పొందిన వారికి ఉద్యోగం నుంచి తొలగించి వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి అనిఆరోపించారు. ఆ సర్టిఫికెట్ జారీ చేసిన వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నేటి వరకు వారు పొందిన జీతభత్యాలను రికవరీ చేయాలి ఆయా స్థానాలలో ఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ,ఎస్టీ,బీసీ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి సేవాలాల్ సేన డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ బిడ్డలకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలంటే ఒకటి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు నిలిపివేసి పాత విధానాన్ని కొనసాగిస్తూ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్,పవన్, రమేష్ నాయక్, పవన్ నాయక్,దేవేందర్ నాయక్,సురేష్ నాయక్,బాలు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ లో మెరిసిన భద్రాద్రి గిరిజన విద్యార్థిని

### అండర్-18లో గోల్డ్ మెడల్




**భద్రాచలం, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి:**

భద్రాచలం గిరిజన గురుకుల బాలికలు చదువులోనే కాదు ఆటల్లో కూడా ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్ లో గత రెండు రోజులుగా జరుగుతున్న 35వ సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో హెచ్ఇసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి శ్రీతేజ 4,663 పాయింట్లతో ప్రథమస్థానంలో నిలిచి అండర్-18 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. 100 మీటర్ల హార్డిల్, హైజంప్, షాట్ పుట్ , 200 మీటర్ల రన్, లాంగ్ జంప్, జావలిన్ త్రో, కిలోమీటరు తదితర ఏడు ఈవెంట్లలో విద్యార్థిని శ్రీతేజ రాణించడం విశేషం. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిని ఐటీడీఏ పీవో రాహుల్, ఆర్సీవో నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సిబ్బంది అభినందించారు.

## పెద్దమ్మతల్లికి వైభవంగా పంచామృతాభిషేకం



**పాల్వంచ, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి :**

మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శుక్రవారం పంచామృత అభిషేకం నిర్వహించారు. దేవస్థాన అర్చకులు, భక్తులు అమ్మవారి మూలవిరాట్ కు వంచామృతాలతో అభిషేకం, వంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయునిపై దాడి

- -ఇష్టానుసారంగా చితక్కొట్టిన వైనం
- -పాత కక్షల నేపథ్యంలో జరిగినట్టు అనుమానాలు
- -గాయలతో ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు
- -మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు
- -పలువురిపై కేసు నమోదు

**ఇల్లందు, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:**

ఇల్లందులో ఓ పాత్రికేయునిపై గత రోజు రాత్రి దాడి జరగడం చర్చనీయాంశంగా మారింది. ఆదాబ్ హైదరాబాద్ ఇల్లందు రిపోర్టర్ గా పని చేస్తున్న నిట్టా సుదర్శన్ పై కొంతమంది హత్యాయత్నానికి పాల్పడ్డారు. పాత కక్షల నేపథ్యంలో గత రోజు రాత్రి సమయంలో కాపుకాసి మారణాయుధాలతో దుండగులు దాడి చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దింతో రక్తపు మడుగులో జర్నలిస్ట్ సుదర్శన్ ను స్థానికులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రథమ చికిత్సతో పాటు తలకు, కాలుకు తీవ్ర గాయాలు కావడంతో కుట్లు వేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి కొంత విషమంగా ఉందని 24 గంటల అబ్జర్వేషన్లు ఉంచాలని వైద్యులు పేర్కొన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గత పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్ల తీన్మార్ మల్లన్న తరపున నిట్టా సుదర్శన్ విస్తృత ప్రచారం చేసినందున కావాలనే దాడి చేసినట్టు తెలుస్తుంది. అదేకాకుండా గతంలోనూ ఇల్లందుకు చెందిన కొందరితో తనకు ప్రాణహాని ఉందని పలుమార్లు సుదర్శన్ ఇల్లందు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి జరిగిన ఘటనకు సంబందించిన వీడియోలు శుక్రవారం మధ్యాహ్నం నుంచి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అందరి నోట ఈ దాడి గురించే చర్చ జరుగుతుంది. కాగా ఇల్లందు పోలీసులు పలువురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### నిఘా నేత్రాల, బస్సు షెల్టర్ని ప్రారంభించిన -ఎస్పీ





**టేకులపల్లి, అక్టోబర్18,ప్రజాజ్యోతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ను సందర్శనకు విచ్చేసిన ఎస్పీ రోహిత్ రాజ్ కి ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రభానులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఎస్పీ రోహిత్ రాజ్ కు టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది గౌరవ వందనం చేశారు . అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ లో ఉన్న లాకప్ రూమ్, సందర్శకుల విశ్రాంతి ప్రదేశము,సిబ్బంది బైక్ స్టాండ్ ను, పోలీస్ వాహనాల పార్కింగ్ ప్రదేశమును పరిశీలించడంతోపాటు రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ వద్ద బస్ షెల్టర్ ను ఓపెనింగ్ చేశారు. అనంతరం బోడు క్రాస్ రోడ్ సెంటర్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ నందు నిఘా నేత్రాలను ప్రారంభించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు గ్రామాలు పల్లెలు పచ్చగా ఉంటే ప్రజల ఆరోగ్యాలు మంచిగా ఉంటాయని అంటూ మొక్కలు నాటి ఎస్పి పర్యావరణాన్ని అందరం కాపాడుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను,సీఐ తాటిపాముల సురేష్,ఎస్సై పోగుల సురేష్,బోడుఎస్సై పి.శ్రీకాంత్,ఆళ్లపల్లి ఎస్సై రితీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**పాల్వంచ, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి :**

రెక్కాడితే డొక్కాడని భవన నిర్మాణ కార్మికులు సొంత ఇల్లు స్థలం లేకుండా దుర్భర జీవితాన్ని కొనసాగిస్తున్నారని, కడుపేదరికంలో నివసిస్తున్న భవన నిర్మాణ ప్రతి కార్మికుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు యర్నం శ్రీను, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సోమ వినోద డిమాండ్ చేశారు. శుక్రవారం నటరాజ్ సెంటర్ లో భవన నిర్మాణ కార్మికులతో వారు మాట్లాడుతూ.. ఈ దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న భవన నిర్మాణ కార్మికులకు ఇల్లు, స్థలం లేకుండా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని వారన్నారు. వర్షాల కారణంగా, కరోనా కారణంగా పనులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పుడు అధికారులకు వచ్చిన గవర్నమెంట్ గ్రామపంచాయతీ ఐదు నుండి పది ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులే కమిటీలు వేసుకొని పంచుకుంటున్నారని విమర్శించారు. ఈ ప్రక్రియను నిలిపివేసి ప్రజా సమక్షంలోనే ప్రతి కార్మికుడికి ఇండ్లు మంజూరు చేయాలని, స్థలం లేని కార్మికుడికి స్థలం ఇవ్వాలని కోరారు. కార్మికుల నిధులతో రూ. 1300 కోట్ల మా సెస్ నిధులు ఉన్నాయని వాటితోటి అయిన మమ్మల్ని ఆదుకోవచ్చని తెలిపారు. తక్షణమే ఇవి కాంగ్రెస్ కమిటీల ఇందిరమ్మ ఇండ్ల కమిటీల తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద, కలెక్టర్ మీదనే ఉందని వారు అన్నారు.




ఈ కమిటీలు ప్రజలను, ఇతర పార్టీ నాయకులను కూడా కలుపుకొని కమిటీలు నిర్మాణం చేసుకొని ఇండ్ల ప్రక్రియను మొదలు పెట్టాలని వారు కోరారు. వెనుకబడిన ప్రజలందరికీ ఈ ఇందిరమ్మ ఇండ్ల న్యాయం జరగకపోతే దశల వారి ఆందోళన చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, భాస్కర్, మల్లేష్, కృష్ణ, రమేష్, గోపి, వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు గ్రామస్తులు ఘన సన్మానం

**ఆళ్ళపల్లి. అక్టోబర్18ప్రజాజ్యోతి**

ఆళ్ళపల్లి మండల పరిధిలోని తునికి బండల గ్రామంలో నీ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘంగా 11 సంవత్సరాలు పనిచేసి ఈ మధ్యకాలంలో బదిలీపై వెళ్లిన హెడ్మాస్టర్ ఇస్లావత్ నరేష్, ఉపాధ్యాయురాలు సమ్మక్కలను తునికి బండల గ్రామస్తులు శుక్రవారం వారిని పట్టు శాలువాలతో, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో... మండల విద్యాశాఖ అధికారి శాంతారావు, గ్రామ పెద్దలు పెద్ద లక్ష్మయ్య, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణ.మాట్లాడుతూ...నరేష్ సార్ మా గ్రామంలోకి వచ్చిన తర్వాత మా బడి రూపు రేకలే మారిపోయాయని సార్ వచ్చినప్పుడు 11 మంది పిల్లలు ఉంటే ఇప్పుడు 40 మంది పిల్లలు స్కూల్లో ఉన్నారని, రెండు ఉత్తమ అవార్డులు పొందారని, బడికి రాని పిల్లల కోసం ప్రతిరోజు గ్రామంలో గాలింపు చేసే వారని పాఠశాలని మోడల్ స్కూల్ గా మార్చారని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో కి ఆరుగురు విద్యార్థులను పంపించారని, ప్రతి సంవత్సరం విద్యార్థులు గురుకులంలో సీట్ సాధిస్తున్నారని ఇలాంటి మంచి ఉపాధ్యాయుడు మా గ్రామం నుండి బదిలీపై వెళ్లినందుకు చాలా బాధపడుతున్నాము అని వారు ఆ టీచర్ ని కొనియాడారు. అనంతరం గ్రామస్తులు, ఉపాధ్యాయులు, ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయుడు నరేష్ మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబం నుండి వచ్చిన నేను ఈ గ్రామస్తులు చాలా చక్కగా చూసుకున్నారని ప్రతి కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించారని, జీవితంలో ఈ గ్రామాన్ని ఈ గ్రామస్తులనీ మర్చిపోవనని వారు ఉద్వేగంతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, ఉపాధ్యాయులు బాలాజీ ముత్తయ్య రాము, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్యార్మీ వేడుకలకు హాజరైన దయాకర్ రెడ్డి

**ఇల్లందు, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా స్వగృహంలో శుక్రవారం జరిగిన గ్యార్మీ వేడుకలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. 19వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్, ప్రముఖ విద్యావేత్త యంసి. నాగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, పులిగళ్ళ మాధవరావు, పత్తి రంజిత్, అక్తర్, ఇమామ్, పెద్దినేని హరినాథ్ బాబు తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

